# ఋషి - ముని

ఋషి - ముని అనగా మకారేతి మనః, నకారేతి నయుంత్రితః, ఉకారేతి సాక్షిః, ఇకారే శక్తిః, ముని ఇతిఖ్యాతః ఇన్ని రకాలుగా మునిగా ఏర్పడ్డాడు. అయితే ఇప్పుడు ఋషి ప్రయాసకుడు. ముని సాధకుడు. అంటే ఏమిటి ? ప్రయాస పడడం ఋషి వంతు. ఆ ప్రయాసాన్ని సంపూ ర్తిగా అవగాహన చేసుకొని ఇతిమిద్ధం లేకుండా ఇది నిశ్చయమయిందనే తత్వానికొచ్చేసి లోకానికి చాటింప జేయుట కొరకై తాను దాని ద్వారా సంపూర్తిగా అవగాహన చేసుకొని ఆమిత్వంగా, ఉండేటువంటి నిరాశ, నిరాడంబరం, నిర్మోహంతో.... నిర్మాత్సరంతో, నిర్లోభంతో ఉండేటువంటివాడు ముని అని చెప్పినా తాను మాత్రం ఏ విషయంలోనూ కాంక్షించకుండా నిరపేక్షక భావంచేత ప్రకృతికి ప్రమాణం చేసేటువంటి సామర్థ్యం గలిగినవాడు గనుక అతడు ముని.



డా॥ ప్రతాపదక్షిణా మూర్తి దీక్షితులు

ఈ ప్రకారంగా ఋషి, మునులు చేసిన ప్రయాసం ఇదికాదు. అటువంటి యొక్క ప్రకృతి సాధాన్ని మానవునికి ఉపయోగపడుట కొరకై పశుపక్ష్యాది, మృగాలకన్నింటికి ఉపయోగపడుట కొరకై ప్రకృతికి కూడా ఉపయోగం కావుట కొరకై సంపూర్తి విరాట్ తత్వాన్ని అవగాహన చేయించే అవకాశం మానవునికి కలిగింది. కనుక ఆ మానవుడు ఋషిగా, మునిగా మారి ఆవేదాధారంతో మొదలుపెట్టాడు. ఇది ఋగ్, యజు, స్సామ, అధర్వణవేదం యొక్క సారాంశం. ఇవి నాలుగు భాగములున్నా ఒకటే. ఒకదానితో నాలుగైనవి గాని నాలుగింటితో ఒక్కటి అవ్వలేదు.

ఓం శ్రీరామైనమః